31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

గురువారం,ఆగస్టు 27 , 2026 పేజీలు : 8

## నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం



**చురకలు విలేకరి, బీర్పూర్, ఆగస్టు 26** : నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని నర్సింహులపల్లె గ్రామానికి చెందిన మంజుల రాజు, తాళ్ల ధర్మారం గ్రామానికి చెందిన పెద్ద గౌడ్ రాజన్నలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాగా గృహప్రవేశం కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హాజరై లబ్దిదారులకు కానుకలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. సర్పంచులు సృజన సుచిన్ వినోద లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, నాయకులు రాజేశం గౌడ్, అశోక్, శీలం రమేష్, చిన్న రాజేశం గౌడ్, మహేందర్ గౌడ్, మహేష్,రామకిష్టు గంగాధర్, సర్పంచ్ సాగర్, రమేష్ మల్లేశం,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**నేడు పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామసభలు, వార్డుసభలు**


**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 26 : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 01.10.2026ను అర్హత తేదీగా పరిగణిస్తూ చేపట్టిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ 2026లో భాగంగా నేడు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామసభలు, వార్డుసభలు నిర్వ హించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనాల్లో గ్రామసభలు, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో వార్డుసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభల్లో సంబంధిత బూత్ స్థాయి అధికారులు, ఎన్నికల పాఠశాల (చునావ్ పాఠశాల) సభ్యులు పాల్గొంటారని తెలిపారు. గ్రామసభలు, వార్డుసభల్లో ముసాయిదా ఓటరు జాబితాలో నమోదైన ఓటర్ల పేర్లను బీఎల్ ఓలు అందరికీ వినిపించే విధంగా చదివి వినిపిస్తారని తెలిపారు. జాబితాలో పేరు నమోదు కాకుండా మిగిలిపోయిన అర్హులైన భారతీయ పౌరులను గుర్తిస్తారని పేర్కొన్నారు. 2026 అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తిచేసుకునే యువత తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేందుకు నిర్ణీత డిక్లరేషన్, అవసరమైన ధ్రువపత్రాలతో ఫారం-6 సమర్పించాలని సూచించారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేరు, వయస్సు, చిరునామా, ఫొటో లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నట్లయితే వాటి సవరణ కోసం డిక్లరేషన్, తగిన ఆధార పత్రాలతో ఫారం-8 సమర్పించాలని తెలిపారు. అర్హత లేకపోయినప్పటికీ ఓటరు జాబితాలో నమోదైన వ్యక్తుల వివరాలను కూడా సభలో గుర్తిస్తారని పేర్కొన్నారు. అలాంటి నమోదుపై అభ్యంతరం తెలిపే వ్యక్తి అదే శాసనసభ నియోజకవర్గానికి చెందిన ఓటరై ఉండాలని, నిర్ణీత డిక్లరేషన్తో ఫారం-7 సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. క్లెయిమ్లు, అభ్యంతరాలు, ధ్రువీకరణకు సంబంధించిన గడువు, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన అవసరమైన పత్రాలు, ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించిన ఇతర అంశాలపై సభల్లో అవగాహన కల్పిస్తారని తెలిపారు. జిల్లాలోని అర్హులైన పౌరులు, ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండనున్న యువత ఈ గ్రామసభలు, వార్డుసభలకు హాజరై తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని కలెక్టర్ కోరారు. గ్రామసభలు, వార్డుసభలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, బీఎల్డీఓలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కన్నీటి గాథ
- బిల్లుల జాప్యంతో వడ్డీల ఉచ్చులో నిరుపేదలు
- పనులు పూర్తయిన వెంటనే బిల్లులు చెల్లించాలంటున్న లబ్ధిదారులు



# గోసగా మారుతున్న గూడు కల...




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 26:** పేదవాడికి సొంతింటి కల ఎంత తియ్యనో.. ఆ కలను నిజం చేసుకునే క్రమంలో పడే పాట్లు అంతే చేదుగా మారుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు ప్రస్తుతం కన్నీళ్లు మిగులుస్తోంది. ఇల్లు మంజూరైందన్న ఆనందం కాస్తా, బిల్లుల కోసం ఎదురుచూస్తూ అప్పుల పాలవుతున్నామనే ఆవేదనగా మారింది. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబాలు, రోజువారీ కూలీలతో జీవనం సాగించే వారు సొంతింటి కోసం తమకున్న కొద్దిపాటి పొదుపును, బంధువుల దగ్గర అప్పు తెచ్చిన సొమ్మును పునాదులకే ధారపోస్తున్నారు. తదుపరి దశకు ప్రభుత్వం నుంచి బిల్లు వస్తుందనే నమ్మకంతో గోడలు లేపుతున్నారు. కానీ నెలలు గడుస్తున్నా బిల్లు మంజూరు కాకపోవడంతో వారి ఆశలు అడియాశలవుతున్నాయి.

ప్రభుత్వం చెప్పేది ఒకటి.. క్షేత్రస్థాయిలో జరిగేది మరొకటి అన్న పరిస్థితి నెలకొంది. నిర్మాణ దశ పూర్తయిన వెంటనే బిల్లు వస్తుందని అధికారులు చెబుతున్నా, సాంకేతిక కారణాలు, సంతకాల జాప్యం, ఆన్ లైన్ అప్ లోడింగ్ సమస్యల పేరుతో బిల్లులు నెలల తరబడి పెండింగ్ లో ఉంటున్నాయి. ఈ సమయంలో లబ్ధిదారుడు చేసిన అప్పుకు ప్రతిరోజూ వడ్డీ పెరుగుతూనే ఉంటుంది. దీంతో అసలు అప్పు కంటే వడ్డీయే ఎక్కువవుతుందనే భయం పేదలను వెంటాడుతోంది. ఇల్లు కట్టడం కోసం తెచ్చిన అప్పు, ఆ కుటుంబం నెలవారీ బడ్జెట్ పై తీవ్ర ప్రభావం చూపుతోంది. పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, నిత్యావసరాలకు కూడా ఇబ్బంది పడుతూ, సొంతింటి కోసం పడుతున్న తపన వర్ణనాతీతం. ఒకవైపు అసంపూర్తిగా ఉన్న ఇంటి గోడలు.. మరోవైపు తీర్చాల్సిన అప్పులు.. ఈ రెండింటి మధ్య నలిగిపోతున్నారు. పెరిగిన ధరలు.. సరిపోని ప్రభుత్వ సాయం.

మరో మానవీయ కోణం నిర్మాణ వ్యయం. ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రస్తుత మార్కెట్ ధరలతో పోలిస్తే ఏ మాత్రం సరిపోవడం లేదు. సిమెంట్, ఇసుక, ఇనుము, ఇటుకల ధరలు గత రెండేళ్లలో 30 నుంచి 40 శాతం పెరిగాయి. కూలీల వేతనాలు కూడా భారీగా పెరిగాయి. ప్రభుత్వ నమూనా ప్రకారం నాణ్యతతో ఇల్లు నిర్మించాలంటే కనీసం రూ.9 నుంచి 11 లక్షలు ఖర్చవుతోంది. ఈ అదనపు భారాన్ని పేద కుటుంబాలు మోయలేక, -మిగతా 2లో

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 26 :** శ్రీ రామోజి రాజేష్,తండ్రి శ్రీనివాస్,వయస్సు 23 సంవత్సరాలు,కులం గోల్డ్ స్మిత్,గ్రామం గొల్లపెల్లి అనునతడు రాజన్నపేట గ్రామంలో హిమజ జువెలరీ షాప్ నడుపుకొని జీవిస్తాడని ఇతడు చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో తన స్నేహితుని వద్ద గంజాయిని కొని తాను తన స్నేహితులు తాగి మిగతా గంజాయిని గంజాయి అలవాటు పడిన వారికి ఎక్కువ ధరకు అమ్ముతున్నాడని, సమాచారంపై ఈ రోజున రాజన్నపేట గ్రామంలోని హిమజ జువెల్లర్ షాప్ వద్ద శ్రీరామోజి రాజేష్ ను పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం అయినదని ఎస్సై ఎన్ రమేష్ తెలిపినారు.ఈ సందర్భంగా ఎస్ఐ గారు మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం మరియు రవాణాకు దూరంగా ఉండాలి అని,యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు వారి ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.గంజాయి విక్రయిస్తున్నా, వినియోగిస్తున్నా లేదా అక్రమంగా రవాణా చేస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.మాదకద్రవ్యాల సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతాము.గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని యస్ ఐ తెలిపినారు.మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్సై ఎన్. రమేష్ కోరారు.

## నేడు పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట ఉద్యోగుల మహాధర్నా

**-పీఆర్సీ,సీపీఎస్ రద్దు, పెండింగ్ డీఏలు, హెల్త్ స్కీంపై ఉద్యోగుల ఆందోళన**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 26 :** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గురువారం పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్, సెక్రటరీ జనరల్, టీజీవోస్ జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్ పటేల్ తెలిపారు.పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దు, పెండింగ్ డీఏల మంజూరు, ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌ను క్రమబద్ధీకరించడంతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల కలెక్టరేట్ల ఎదుట మహాధర్నాలకు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే మహాధర్నాలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఉద్యోగుల న్యాయమైన సమస్యల సాధన కోసం నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమానికి ప్రింట్, ఎలక్ట్రానిక్, బ్రాడ్‌కాస్ట్, డిజిటల్, సోషల్ మీడియా ప్రతినిధులు విస్తృత ప్రచారం కల్పించి సహకరించాలని వారు కోరారు.

## స్వామివారిని దర్శించుకున్న ఏపీపి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్,ఆగస్టు 26 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని పుణ్యక్షేత్రమైన శ్రీఆది వరాహస్వామిని దర్శించుకున్న మంథని కోర్టు ఏపీపీ మంథని కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అర్ధ కుమార్- హాసిని దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పండితులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టిన అనంతరం ఏపీపీకి దేవుని ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కాంతారెడ్డి, ఎస్ ఐ ప్రసాద్ , డైరెక్టర్లు తీగల రాజయ్య, పిల్లి రాజు, బూస శ్రీనివాస్ గౌడ్,పాల్గొన్నారు.

# గోసగా మారుతున్న... గూడు కల

అర్ధాంతరంగా నిర్మాణాలు నిలిపివేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.

**రూ.5 లక్షలు అన్నారు.. ఇస్తున్నది రూ.3.40 లక్షలేనా...?**

ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు విడతల వారిగా మొత్తం రూ. 5లక్షలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు రూ.3.40 లక్షలు మాత్రమే ఇస్తున్నారని, ఈ విషయంలో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపుల విషయమై ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని చెప్పి, కానీ క్షేత్రస్థాయిలో ఇస్తున్నది మాత్రం రూ.3.40 లక్షలు మాత్రమేనని, శ్లాబ్, ఫినిషింగ్, మరుగుదొడ్డి నిర్మాణానికి సంబంధించిన చివరి విడత బిల్లుల్లో కోతలు విధిస్తూ, చివరకు రూ.3.40 లక్షలకే చేతులు దులుపుకుంటోందని విమర్శిస్తున్నారు. రూ.5 లక్షలు ఇస్తామని చెప్పి రూ.3.40 లక్షలు ఇస్తే.. మిగిలిన రూ.1.60 లక్షలు పేదవాడు ఎక్కడి నుంచి తేవాలని ప్రశ్నిస్తున్నారు.


**సకాలంలో బిల్లులు చెల్లిస్తే మేలు...**

పేదలకు కావాల్సింది ఉచిత సాయం కాదు.. తాము చేసిన పనికి సకాలంలో ప్రతిఫలం. తాము కట్టిన ఇంటి నిర్మాణ దశకు తగ్గ బిల్లును వారం రోజుల్లోపే విడుదల చేస్తే, అప్పుల బారిన పడకుండా ఇల్లు పూర్తి చేసుకోగలమని వారు వేడుకుంటున్నారు. బిల్లుల చెల్లింపులో వేగం పెంచి, యూనిట్ కాస్ట్ ను పెంచి, పేదల సొంతింటి కలను నిజం చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఈ మానవీయ కోణాన్ని అర్థం చేసుకుని సత్వర చర్యలు తీసుకోకపోతే, ఇందిరమ్మ ఇళ్లు పేదలకు గూడు కాకుండా.. అప్పుల గూడుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# అక్షరం నుంచి దృశ్యానికి... వార్త నుంచి వికాసానికి!

**-తెలుగు ప్రసార రంగంలో స్వర్ణాధ్యాయం -- ఈటీవీ న్యూస్ ఆవిర్భావం**

**-పల్లె గడప నుంచి ప్రపంచ వేదిక దాకా -- ఈటీవీ వార్తా ప్రస్థానం**




రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494

తెలుగు పాత్రికేయ యవనికపై 'ఈనాడు' దినపత్రిక అక్షర విప్లవాన్ని సృష్టించి పాఠకుల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న రీతిలోనే, దృశ్య మాధ్యమ ప్రసార రంగంలో 'ఈటీవీ న్యూస్' ఒక నవశకానికి నాంది పలికింది. వార్త అనేది కేవలం అధికార పీఠాలు కొలువైన రాజధాని నగరాల కోటగోడలకే పరిమితం కాదని, పల్లె ముంగిట చిగురించే ప్రతి స్పందన, సామాన్యుడి కంట కారే ప్రతి కన్నీటి బొట్టు, జనం జీవన పోరాటాల వాస్తవికతలే నిజమైన వార్తలని చాటిచెప్పిన ఘనత ఈటీవీ న్యూస్‌కు దక్కుతుంది. ఈనాడు దినపత్రిక దశాబ్దాల పాటు నిర్మించిన అచంచల విశ్వసనీయత, గ్రామస్థాయి వరకు వేళ్లూనుకున్న అపార వార్తా సేకరణ వ్యవస్థ, అత్యున్నత పాత్రికేయ విలువలే పునాదిగా దృశ్య మాధ్యమ క్షేత్రంలోకి ఈ సంస్థ ప్రవేశించింది. రామోజీరావు సారథ్యంలో 1995 ఆగస్టు 27న ప్రారంభమైన ఈటీవీ వినోద ఛానల్, అనతికాలంలోనే తెలుగువారి ఇళ్లలో ఒక కుటుంబ సభ్యుడిగా మారిపోయింది. అయితే కాలగమనంలో సాంకేతిక విప్లవం ఊపందుకోవడంతో పాటు సమాజంలో వార్తలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలనే ప్రజాభిలాష పెల్లుబికింది. మరుసటి రోజు ఉదయం పత్రిక వచ్చే వరకు వేచిచూసే ధోరణి నుంచి, సంఘటన జరిగిన క్షణంలోనే ప్రత్యక్షంగా వీక్షించాలన్న తపన పెరిగింది. ఉపగ్రహ ప్రసారాల విస్తృతి, కేబుల్ నెట్‌వర్క్ పురోగతి వెరసి 24 గంటల వార్తా ప్రసారాల ఆవశ్యకతను అనివార్యం చేశాయి. ఈ నేపథ్యంలోనే 2003 డిసెంబరు 28న 'ఈటీవీ2' పేరిట తెలుగు నేలపై నిరంతర వార్తా ప్రసారాల సరికొత్త ప్రస్థానం మొదలైంది. ప్రారంభానికి ముందే పది రోజుల పాటు ప్రయోగాత్మక ప్రసారాలు నిర్వహించి, నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించుకున్న ఘనత ఈటీవీది. సుమారు 150 మందికి పైగా ప్రత్యేక ప్రతినిధులు, 100 మందికి పైగా వార్తా సహాయకులతో రంగంలోకి దిగి, అప్పటి తెలుగు టెలివిజన్ చరిత్రలోనే అత్యంత భారీ క్షేత్రస్థాయి వార్తా నెట్‌వర్క్‌ను ఆవిష్కరించింది.

ఈటీవీ2 ప్రస్థానంలో అత్యంత ప్రధానమైన విశేషం దాని సమగ్ర సమాచార దృక్పథం. వార్తలను కేవలం రాజకీయ పరస్పర విమర్శలు, నేర వార్తల సంచలనాలకే పరిమితం చేయ కుండా, విజ్ఞానదాయకమైన సంపూర్ణ సమాచార గనిగా తీర్చిదిద్దింది. ప్రారంభంలోనే జాతీయ, అంతర్జాతీయ, వాణిజ్య, క్రీడా విశేషాలకు సమగ్ర సమయాన్ని కేటాయిస్తూనే, గంటగంటకూ సవివర బులెటిన్లు అందించేది. గ్రామీణ ప్రాంత ప్రజల గొంతుకను వినిపించేందుకు 'ఆంధ్రవాణి' శీర్షికతో రోజుకు నాలుగు ప్రత్యేక ప్రాంతీయ వార్తా విభాగాలను నడిపింది. సమాజంలోని ప్రతి వర్గాన్ని స్పృశిస్తూ రూపొందించిన వినూత్న కార్యక్రమాలు ఈ ఛానల్‌కు విశేష ఆదరణ తెచ్చిపెట్టాయి. రైతాంగ సమస్యలు, నూతన సాగు పద్ధతులకు వేదికైన 'జై కిసాన్', నారీ లోకపు అభ్యున్నతిని కాంక్షించే 'సఖి', యువతరానికి మార్గదర్శనం చేసే 'యువ భారత్', ఆరోగ్య పరిరక్షణ సూత్రాలను బోధించే 'సుఖీభవ', తెలుగు భాషా సౌరభాన్ని పరిమళింపజేసే 'తెలుగు వెలుగు', నాణ్యమైన మేధోమథనానికి నిలయమైన 'ప్రతిధ్వని' వంటి శీర్షికలు ప్రజాదరణ పొందాయి. 2004 సార్వత్రిక, శాసనసభ ఎన్నికల సమయంలో ఈటీవీ2 అందించిన నిష్పాక్షిక విశ్లేషణలు, నియోజకవర్గాల స్థితిగతుల సమగ్ర నివేదికలు తెలుగు ప్రజల రాజకీయ చైతన్యాన్ని ప్రభావితం చేశాయి. ఎన్నికల ఫలితాలను వేగంగా, అత్యంత ఖచ్చితత్వంతో అందించడంలో ప్రదర్శించిన సాంకేతిక నిబద్ధత ప్రజాదరణను మరింత పెంచింది. ఈ క్రమంలో 2006 ఏప్రిల్--జూన్ మాసాల్లో ట్యామ్ (గావీ వీవఎఖు =వంఖుతీఎష్ట్ర) వెల్లడించిన రేటింగ్ గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా అన్ని భాషల వార్తా ఛానళ్లలో అత్యధిక వీక్షక ఆదరణ పొందిన అగ్రశ్రేణి పది ఛానళ్ల జాబితాలో ఈటీవీ2 స్థానం దక్కించుకోవడం ప్రాంతీయ ప్రసార రంగంలో చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది.

?2014లో జరిగిన తెలుగు నేల పునర్విభజన పరిణామాలకు అనుగుణంగా ఈటీవీ తన వ్యవస్థను పునః సమీక్షించుకుంది. రెండు రాష్ట్రాల ప్రజల ఆకాంక్షలు, పరిపాలనా విధానాలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఈటీవీ2ను 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్'గా, ఈటీవీ3ని 'ఈటీవీ తెలంగాణ'గా తీర్చిదిద్దింది. ఈ మార్పు ద్వారా ఉభయ రాష్ట్రాల స్థానిక సమస్యలకు, ప్రాంతీయ సంస్కృతికి, ప్రాజెక్టులు, అభివృద్ధి వ్యూహాలకు మరింత ప్రాధాన్యత లభించింది. విభజన అనంతర పరిస్థితుల్లో సంయమనంతో కూడిన వాస్తవాలను అందించడంలో ఈ రెండు ఛానళ్లు ప్రత్యేక గుర్తింపును నిలుపుకున్నాయి.
మారుతున్న డిజిటల్ యుగంలో వార్తా వినియోగం టెలివిజన్ తెర నుంచి స్మార్ట్‌ఫోన్ తెరపైకి మారిన వైనాన్ని ముందే పసిగట్టిన ఈనాడు సమూహం 2018లో 'ఈటీవీ భారత్' పేరిట బహుభాషా డిజిటల్ వేదికను ప్రారంభించింది. 2003 డిసెంబరు 28న మొదలైన ఆనాటి ఈటీవీ2 ఆలోచన, నేడు డిజిటల్ మహాసౌధంగా విస్తరించింది. వార్తా ప్రసారాల్లో వేగం ఎంత ముఖ్యమో, అంతకంటే విశ్వసనీయత ముఖ్యమనే మూలసూత్రాన్ని ఆచరిస్తూ, అక్షరం నుంచి దృశ్యానికి సాగిన ఈ ప్రయాణం తెలుగు సమాజ వికాసంలో చెరగని ముద్ర వేసింది. ప్రజా ప్రయోజనం, భాషాభిమానం, నైతిక విలువల సమ్మిళితంగా సాగిన ఈటీవీ న్యూస్ ఆవిర్భావ వికాసాలు తెలుగు దృశ్య ప్రసార చరిత్రలో ఒక శాశ్వత స్వర్ణాక్షర అధ్యాయం.

## మోతె చెరువులో మొసలి ప్రత్యక్షం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 26 :** జగిత్యాల పట్టణంలోని మోతె చెరువులో మొసలి కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. చెరువు ఒడ్డుపై మొసలి కనిపించడంతో విషయం తెలుసుకున్న ప్రజలు అటువైపు వెళ్లేందుకు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో మోతె చెరువులో మొసలి కనిపించిన ఘటనలు లేవని స్థానికులు చెబుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా సమీప ప్రాంతాల నుంచి మొసలి చెరువులోకి వచ్చి ఉండవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు. మోతె చెరువు చుట్టూ జనావాస ప్రాంతాలు ఉండటంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి చెరువులో సంచరిస్తున్న మొసలిని సురక్షితంగా పట్టుకుని జనావాసాలకు దూరంగా తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

## లక్ష్మీపూర్ రైతు పరస్పర సహకార సంఘం చైర్మన్‌గా తిరుపతిరెడ్డి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 26 :** జగిత్యాల మండలం లక్ష్మీపూర్ రైతు పరస్పర సహకార సంఘం చైర్మన్‌గా సంగేపు తిరుపతిరెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం నిర్వహించిన ఎన్నికల్లో సంఘం సభ్యులు తిరుపతిరెడ్డిని చైర్మన్‌గా ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులు తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.

## ఆపదలో అండగా నిలిచిన ఎమ్మెల్యే సంజయ్



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 26 :** ఆపదలో సహాయం కోసం ఎదురుచూస్తున్న సమయానికి ఒక మాటతో ఆపద్బాంధవుడిలా ఓ పేదింటి చిన్నారి గుండె ఆపరేషన్ నిమిత్తం అండగా నిలిచిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కు ఆ కుటుంబం, గ్రామస్తులు అభినందనలను తెలిపారు. మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన పిట్ల రజితకు కూతురు శివాని అయితే భర్త లేని ఆమె రోజు కూలీ పని చేస్తూ కూతురుని పెంచి పోషిస్తుంది. ఇటీవలే కూతురు శివానికి ఆరోగ్య సమస్య నిమిత్తం ఆసుపత్రిలో చూపించగా గుండెకు రంధ్రం ఉందని దానికి ఆపరేషన్ చేయాలనీ డాక్టర్లు చెప్పారు. దింతో సహాయం కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఎమ్మెల్యే సంజయ్ కు విషయం తెలుపగా మానవతా దృక్పథంతో స్పందించి సిద్ధిపేట సత్యసాయి ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడి పాపకు ఆపరేషన్ చేయించి ఆ కుటుంబానికి అండగా నిలిచాడు. ఆపదలో ఉన్న కుటుంబానికి భరోసా కల్పిస్తూ, తమ కష్టాన్ని గుర్తించి సహాయం చేసిన ఎమ్మెల్యే సంజయ్ కు పిట్ల రజిత, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యోగుల జేపీసీ ధర్నాను విజయవంతం చేయాలి

**-టీపీసీఏ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ పిలుపు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 26 :** తెలంగాణ ఉద్యోగుల జేఏసీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 27న గురువారం జగిత్యాల కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ (టీపీసీఏ) రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఉద్యమ కార్యాచరణకు మద్దతుగా పెన్షనర్ల కోరుట్ల డివిజన్ స్థాయి సమావేశం డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పీఆర్‌సీని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఆగస్టు 27న జగిత్యాల కలెక్టరేట్ ఎదుట ధర్నా, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నిరసన, సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పెన్షనర్లకు పిలుపునిచ్చారు. పెన్షనర్లు ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, తమకు రావాల్సిన హక్కులు, న్యాయమైన డిమాండ్ల సాధన కోసమే ఉద్యమబాట పడుతున్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల హన్మంత్ రెడ్డి, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, సహాయ అధ్యక్షులు చిలుక గంగారాం, ఉపాధ్యక్షులు ఎం.డి. సైఫోద్దీన్, కోశాధికారి ఎన్. లక్ష్మీనారాయణ, సాబిత్ అలీ, మల్కయ్య, సాంబమూర్తితో పాటు కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ మండలాలకు చెందిన పెన్షనర్లు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల జాతీయ మహాసభల్లో తెలంగాణకు కీలక బాధ్యతలు

**-కోరుట్లకు చెందిన ఎం.డి. ముక్రమ్ జాతీయ సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక**



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఆగస్టు 26 :** జగిత్యాల జిల్లా కోరుట్ల వాస్తవ్యుడు ఎం.డి. ముక్రమ్‌కు బీడీ కార్మికుల జాతీయ స్థాయిలో కీలక బాధ్యత దక్కింది. బీహార్ రాష్ట్రంలోని సమస్తీపూర్ జిల్లా దర్శన్ సారాయి పట్టణంలో ఆగస్టు 23,24తేదీల్లో నిర్వహించిన ఆలిండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ 13వ జాతీయ మహాసభల్లో ఆయన జాతీయ సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన బీడీ కార్మికుల ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరై కార్మికుల సమస్యలు, హక్కులు, సంక్షేమం, ఉపాధి భద్రత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. బీడీ కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై భవిష్యత్ కార్యాచరణ ను రూపొం దించారు. ఈ మహాసభల్లో తెలంగాణకు చెందిన బి. గోవర్ధన్ జాతీయ ఉపాధ్యక్షుడి గా, కె. శాంత, ఎ. లక్ష్మణ్, కె. అనసూర్య జాతీయ మండలి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన ఎం.డి. ముక్రమ్ జాతీయ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముక్రమ్ మాట్లాడుతూ తెలంగాణ బీడీ కార్మికుల సమస్యలను జాతీయ స్థాయిలో బలంగా వినిపించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో జాతీయ సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సమాఖ్య నాయకత్వానికి, మహాసభల్లో పాల్గొన్న దేశవ్యాప్తంగా ఉన్న బీడీ కార్మికుల ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముక్రమ్‌కు జాతీయ స్థాయిలో కీలక బాధ్యత దక్కడం పట్ల తెలంగాణ బీడీ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మదర్ థెరిస్సాను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 26 :** నేటి యువత, రాజకీయ నాయకులు మదర్ థెరిస్సాను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సేవా భావంతో ముందుకు సాగాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. బుధవారం మదర్ తెరిసా జన్మదినం సందర్భంగా రోగులకు క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందిస్తున్న "సామాజిక ఆరోగ్య కార్యకర్త"లను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెమొంటో, సాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో అనే ప్రాంతాల్లో శరణాలయాలను స్థాపించి మంచి సేవలు అందించి శాంతి దూతగా పేరు ప్రతిష్టలు పొందారన్నారు. ఆమె సేవలు మెచ్చి భారతదేశ అత్యున్నత పురస్కారం భారత రత్న కూడా ఇచ్చారన్నారు. ప్రపంచ శాంతి దూతగా నోబెల్ బహుమతిని కూడా అందుకున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, చార్టెడ్ ప్రెసిడెంట్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, క్లబ్ సభ్యులు మ్యకల రమేష్, మచ్చశేఖర్, దాసరి గంగాధర్, ఆడెపు రాంప్రసాద్, ఎద్దండి దివాకర్, సంకోజ్ అశోక్, పులి రమేష్, పల్లికొండ గంగాధర్, సామల్ల సత్యనారాయణ, బుర్ల మహేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యా అధ్యయన పర్యటనకు ఎంఈఓ మధు

**- సింగపూర్ విద్యా పర్యటనకు ఇబ్రహీంపట్నం ఎంఈఓ**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా (పీజీహెచ్‌ఎం) విధులు నిర్వహిస్తూ, మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న బండారి మధు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక విదేశీ విద్యా అధ్యయన పర్యటనకు బుధవారం ఎంపికయ్యారు. సింగపూర్‌లో జరిగే విద్యా అధ్యయన పర్యటనలో పాల్గొని అక్కడ అమలవుతున్న ఆధునిక విద్యా విధానాలు, వినూత్న బోధనా పద్ధతులు, విద్యార్థి కేంద్రిత అభ్యాస విధానాలను పరిశీలించి అధ్యయనం చేయనున్నారు. ఈ పర్యటన ద్వారా సేకరించిన అనుభవాలను తెలంగాణ విద్యా రంగ అభివృద్ధికి వినియోగించే అవకాశం లభించనుంది. బండారి మధు విదేశీ విద్యా పర్యటనకు ఎంపిక కావడం పట్ల గోదూర్ పాఠశాల ఉపాధ్యాయులు, మండలంలోని ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ కోదండ రామాలయానికి భూమిపూజ



**చురకలు విలేకరి, మల్యాల, ఆగస్టు 26 :** మల్యాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ కోదండ రామాలయ నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి శాసనసభ్యులు, డీసీసీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తై, భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా అందుబాటులోకి రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ కాంప్లెక్స్‌లో నిత్య జనగణమన గీతాలాపన ప్రారంభం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 26 :** జగిత్యాల పట్టణంలోని యావర్ రోడ్డులో గల బాలాజీ కాంప్లెక్స్ దుకాణాల నిర్వాహకులు మనసు నిండా దేశభక్తి, జాతీయ భావాలు నింపుకొన్న కొంతమంది యువకులు జతకట్టి నూతనంగా నిత్య జనగణమన స్తుతి గీతాలాపనకు కార్యక్రమాన్ని చేపట్టారు.కాంప్లెక్స్ దుకాణాల సముదాయంలో బుధవారం ఈకార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. మొదటి రోజు పండుగలా జరిగిన జనగణమన గీతాలాపన కార్యక్రమాన్ని సంఘటితంగా ప్రారంభించిన బాలాజీ కాంప్లెక్స్ దుకాణదారులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకొని పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈకార్యక్రమంలో బాలాజీ కాంప్లెక్స్ దుకాణాదారులు శ్రీగద్దెల మనోహరాచారి, కడార్ల శ్రీనివాస్, జిల్లా మోటార్ సైకిల్ మెకానిక్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు రాగుల శంకర్,వందన ఆటోస్టోర్స్ యాజమాన్యం సిరిపురం శ్రీనివాస్,వడ్రంగి వృత్తిదారుల సంఘం నాయకులు ఎల్లేశ్వరం మల్లేశం,వంశీ కృష్ణ డిజిటల్స్ అధినేత గోడిశెల జగదీశ్వర్,మోటార్ సైకిల్ మెకానిక్ సంఘ నాయకులు నౌండ్ల వెంకటేష్,తునికి సుగుణాకర్,ఆన్లైన్ జాబ్ సర్వీసెస్ తిరుమల శాంతా రాం పటేల్,ఎలక్ట్రానిక్స్ వర్క్స్ వృత్తి దారులు శ్రీనివాస్, రేడియం డిజైనర్ బోనగాని తిరుపతి గౌడ్,విజేత మ్యూజికల్ ఎక్విప్మెంట్ హౌస్ నిర్వాహకులు ఆంజనేయులు సహాపలువురు దుకాణదారులు పాల్గొన్నారు.

## ఊరుపేరు మారిన స్మార్ట్ రేషన్ కార్డ్స్

**-పంపిణీలో వెలుగు చూసిన వైనం**




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 26 :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందజేస్తున్న డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డ్స్ లో ఊరుపేరే మారిన సంఘటన వెల్గటూర్ మండలంలో వెలుగు చూసింది జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో మంగళవారం అధికారులు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు సిద్ధం కాగా కొంతమంది కార్డుల్లో కోటిలింగాలకు బదులు గుల్లకోట గ్రామంగా ప్రింట్ చేయబడిన విషయం బయటపడింది దీనితో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని నిలిపివేశారు. వేరే మండలానికి చెందిన గ్రామం పేరు స్మార్ట్ కార్డుల్లో ప్రింట్ కావడంతో అధికారులు కంగు తిన్నారు.ఇలాంటి తప్పులు ఇక్కడేనా, మరెక్కడై నా జరిగాయో తెలియదు. ఈ డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల్లో తప్పులు దొర్లడం సంబంధిత అధికారులనిర్లక్ష్యమేకారణమని తెలుస్తుంది.

## పి.ఆర్.టి.యు.టి.ఎస్ కోరుట్ల మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు,26 :** కోరుట్ల మండలంలోని జెడ్పీహెచ్ఎస్ (బాయ్స్) పాఠశాలలో పి.ఆర్.టి.యు.టి.ఎస్ కోరుట్ల మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి పి.ఆర్.టి.యు.టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్ రెడ్డి హాజరయ్యారు. వారి ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి మల్లారెడ్డి ఆధ్వర్యంలో కోరుట్ల మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం మండల అధ్యక్షుడు అబ్దుల్ వాజీద్, ప్రధాన కార్యదర్శి కోసరి శేఖర్,అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి శశాంక్, యూసుఫ్ అలీ, మహిళా అసోసియేట్ అధ్యక్షురాళ్లు సందనగిరి శ్వేత, తోట వందన, ఉపాధ్యక్షులు రాచర్ల ఆంజనేయులు, తిరుపతి, మహిళా ఉపాధ్యక్షురాళ్లు రాచర్ల భవాని, సునీత, మండల కార్యదర్శులు ఫరూక్ అహ్మద్, దేశవేణి లక్ష్మణ్,మహిళా కార్యదర్శులు ఆషారాణి, సుష్మా, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సంఘ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతామని తెలిపారు. నూతన కార్యవర్గానికి సంఘ నాయకులు, ప్రాథమిక సభ్యులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సురేఖ, సర్తాజ్ అహ్మద్, జిల్లా ఉపాధ్యక్షులు అద్దగట్ల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి అంకం దామోదర్, జ్యోతిలక్ష్మి, జక్కుల నవీన్ కుమార్, వెంకట సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

### మిలాద్ ఉన్ నబీ సందర్భంగా

## చిన్నారులకు ఖురాన్, ఇస్లామిక్ క్విజ్ పోటీ






**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 26 :** మిలాద్ ఉన్ నబీ మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని కోరుట్ల పట్టణంలోని ఈద్గా మస్జిద్‌లో మహ్మద్ నఖీ బుద్దీన్ నిజాం ఆధ్వర్యంలో చిన్నారులకు ఖురాన్, ఇస్లామిక్ అంశాలపై క్విజ్ పోటీ నిర్వహించారు.ఈ పోటీలో దాదాపు 200 మంది చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇస్లాం ధర్మం, మానవ సమాజం పట్ల మహమ్మద్ ప్రవక్త బోధించిన విలువలు, ఇరుగుపొరుగు వారితో స్నేహభావంతో మెలగడం, మంచి ప్రవర్తన, శాంతి, సోదరభావం వంటి అంశాలపై చిన్నారులకు ప్రశ్నలు అడిగారు. మౌలానా కరీం ప్రశ్నలు అడగగా చిన్నారులు ఉత్సాహంగా సమాధానాలు ఇచ్చారు.మహమ్మద్ ప్రవక్త బోధనలు కేవలం ఒక వర్గానికే పరిమితం కాకుండా సర్వ మానవాళికి శాంతి, సోదరభావం, పరస్పర గౌరవం, మానవత్వాన్ని చాటిచెబుతాయని నిర్వాహకులు తెలిపారు. మనం నివసించే సమాజంలో కులమత భేదాలు లేకుండా ఇరుగుపొరుగు వారితో కలిసిమెలిసి జీవించాలని ఆయన బోధనలు తెలియజేస్తాయని పేర్కొన్నారు.క్విజ్ పోటీలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. అనంతరం సుమారు 200 మందికి స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఆయన బోధించిన శాంతి, ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈద్గా మస్జిద్ కమిటీ కార్యవర్గ సభ్యులు, వార్డ్ కౌన్సిలర్ వసీం, ఖాజా బాలిక్ ఉద్దీన్ అబిద్, ఎం డి. ఫసియుద్దీన్ షకీల్, వివిధ సంఘాలకు చెందిన నాయకులు, మత పెద్దలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారి జయంతి ఉత్సవాలు

**-108 కళాశాలతో పూజా కార్యక్రమం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 26 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా ముగింపు రోజు108కళాశాలతో పూజా కార్యక్రమం హోమం యజ్ఞం వేద పండితుల మంచోక్షాల మధ్య నిర్వ హించారు.చివరిరోజు ఐదు గంటల కు సుప్రభాతం నిత్య తిరువారాధన సేవా కాలం పూర్తి చేశారు. 9 గంటలకు జయంతి సందర్భంగా అష్టోత్తర శతఘటభిషేకాన్ని నిర్వహించి 108 కలశములతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి ఆదివారం వారి భక్తులచే సమర్పించబడిన రజత కవచధారణ స్వామివారికి తొలగించారు.అలాగే స్వామి వారి వద్ద నాలుగో రోజు మాదాసు రవీందర్ సుజాత దంపతులు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. స్వామివారిని భూపాలపల్లి గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు దంపతులు దర్శించుకు న్నారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ ఆలయ ఈవో కాంతరెడ్డి డైరెక్టర్లు తీగల రాజయ్య పిల్లి రాజు,బాస శ్రీనివాస్ గౌడ్, గాజుల శ్రీనివాస్, తిమ్మరాజు గిరిజ సంతోష్ , చాట్ల రాయమల్లు కుందారపు శంకర్ తాళ్ల భాగ్యలక్ష్మి అనవేన శ్యామల సదయ్య పాల్గొన్నారు. అలాగే మాజీ ఎంపీపీ కోలేటి మారుతి దంపతులు కోలేటి అంజన్న దంపతులు తోపాటు పిల్లి శేఖర్ రెబల్ రాజు తదితరులు పాల్గొన్నారు. చివరి రోజు భక్తులు భారీ ఎత్తున హాజరయ్యారు. స్వామివారి వద్ద ఎస్సై కొట్టే ప్రసాద ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.





# మంజూరు అయిన డిగ్రీ కాలేజీని కాపాడుకుందాం

## -డిగ్రీ కళాశాలను మహిళా సంఘం భవనంలో లేదా రైతు వేదికలో లేదా వృద్ధాశ్రమంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేద్దాం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 26 :** ఎల్లారెడ్డిపేట మండలానికి 2023లో మంజూరైన డిగ్రీ కాలేజీని కాపాడుకుందామని ప్రజాప్రతినిదులు ప్రతిజ్ఞ చేశారు.ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో స్థానిక సర్పంచ్ ఎలగందుల నరసింహులు అధ్యక్షతన వివిధ పార్టీల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ టి శంకర్ మాట్లాడుతూ ప్రైవేట్ కాలేజీలలో మీ పిల్లలను చేర్పించవద్దని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నే చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కళాశాల ఎన్రోల్మెంటు కోసం ఒక లక్ష యాభై వేలు ప్రభుత్వానికి చెల్లించవలసి ఉన్నందున స్థానిక ప్రజా ప్రతినిధులు దాతలు ప్రభుత్వానికి చెల్లించి కళాశాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, ప్రభుత్వం బిఏ బీకాం కోర్సులను మంజూరు చేసిందని ప్రస్తుతం డాక్టరేట్ పొందిన ముగ్గురు గెస్ట్ లెక్చర్లను మరో ముగ్గురు గెస్ట్ లెక్చర్లను త్వరలో ప్రభుత్వం నియమిస్తుందన్నారు.బిఎలో 20మంది బీకాంలో 11మంది విద్యార్థులు చేరారని ఆయన తెలిపారు,అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల దోస్తు కోఆర్డినేటర్ శ్రీధర్ రావు మాట్లాడుతూ డిగ్రీ అర్హతలతో ఉన్నత ఉద్యోగాలు పొందే అవకాశాలు ఉన్నందున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే మీ పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తుకు పునాదులు వేయాలని ఆయన కోరారు.లక్షలాది రూపాయలు వెచ్చించి దూర ప్రాంతాలకు పంపించి ఏమీ చేస్తున్నారో తెలియక ఆందోళన చెందవద్దని ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో చేర్పించి తమ పిల్లల భవిష్యత్తును పాడు చేయవద్దని గతంలో అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ కాలేజీలల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే చదివి ఉత్తీర్ణులై ప్రతిభతో ఉద్యోగాలు పొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు, డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం మంజూరు చేసిన డిగ్రీ కళాశాలలో పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు నాయకులు కాపాడుకోవాలని ఆయన కోరారు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య స్థానిక సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు రంజిత్‌యాదవ్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ మంజూరీ అయిన డిగ్రీ కాలేజీని కాపాడుకుంటామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన మహిళా సంఘం భవనంలో లేదా రైతు వేదికలో లేదా వృద్ధాశ్రమంలో తత్కాలికంగా డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ను ,ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌ను స్థానిక ఎమ్మెల్యే కేటీ రామారావును సిరిసిల్ల శాసనసభ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిని కలిసి డిగ్రీ కాలేజీని పార్టీలకు అతీతంగా కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.దాతల సహాయంతో విద్యా బోధన చేసే గెస్ట్ లెక్చర్లలకు విద్యార్థులకు కుర్చీలు బెంచీలు ఫ్యానులు కంప్యూటర్లను సమకూర్స్తా మని వారు వాగ్దానం చేశారు. ఎల్లారెడ్డిపేట పంచాయతీ వార్డు మెంబర్లు మూడు బీరువాలు.బండారి బాల్రెడ్డి ఒక ఫ్యాన్ ఇవ్వడానికి అంగీకారం తెలిపారు,వివిధ పార్టీల ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి గురువారము డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసుకుంటామన్నారు.ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ షేక్ సభేరా బేగం, వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిధర్ రెడ్డి చెన్ని బాబు బండారి బాల్రెడ్డి నంది కిషన్ , స్వంగ శ్రీకాంత్ రెడ్డి రాజేందర్ రెడ్డి, పందిలా శ్రీనివాస్ గౌడ్ , బి పేట రాజ్కుమార్ జావేద్ ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) ఆగస్టు 26 :** ముస్లిం ల ఆరాధ్య దైవం మహమ్మద్ ప్రవక్త (సల్లేవా సల్లం) పుట్టినరోజు వేడుకలను పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని గత రెండు రోజులుగా ఎంబి గార్డెన్లో మర్కాజ్ మిలాత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం బుధవారం రోజున మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి జామా మసీదు నుండి జండా చౌరస్తా, కమాన్, అయ్యప్ప టెంపుల్, బస్టాండ్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జామా మసీదు మౌలానా మహమ్మద్ అజీముద్దీన్ అహ్మద్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు ప్రపంచశాంతికి ఉపయోగపడ్డాయని, నేటి యువత చెడు అలవాట్లకు లోను కాకుండా, మహమ్మద్ ప్రవక్త చూపిన బాటలో నడచి, కన్న తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మర్కాజ్ మిలాద్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, అధిక సంఖ్యలో యువకులు, చిన్నపిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగష్టు, 26 :** గౌస్ ఏ ఆజాం మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలో బుధవారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గదర్శకాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శ ప్రాయమని అన్నారు.ఆయన బోధించిన సూత్రాలను ప్రతి ఒక్కరూ ఆచరించా లని పిలుపునిచ్చారు.ముఖ్యంగా యువత సమాజ సేవలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం మహమ్మద్ ప్రవక్తను స్మరించుకుంటూ, ఆయన నిజ జీవితంలో పాటించిన సూత్రాలు, ఆచరణలను వివరిస్తూ శ్లోకాలు, గీతాలు ఆలపిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా అన్వర్ పాషా ఖాద్రి, కౌన్సిలర్ షేక్ ఫెరోజ్, మాజీ కౌన్సిలర్ అన్వర్ భాయ్, గౌస్ ఏ ఆజాం మీలాద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అశ్రార్ ఖాద్రి, ఉపాధ్యక్షులు మొహమ్మద్ లతీఫ్, ప్రధాన కార్యదర్శి ఇసాక్ అలీ ఖాద్రి, సహాయ కార్యదర్శి షేక్ రహ్మత్, కోశాధికారి ఇర్ఫాన్ ఉద్దీన్, జావీద్, మిస్బా రజా, ఆజాం రజా, గౌస్, ముషర్రాఫ్, అవైస్, అయాన్, అక్బర్, సల్మాన్, మిన్హాజ్, సలీం, శారీక్, ఇంతియాజ్, ముజ్తబా, ముబాషీర్, అమిన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 26 :** కమాన్‌పూర్ మండలంలో మిలాద్ ఉన్ నబి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంతో పాటు గుండారం రొంపి కుంట గ్రామాల్లో ముస్లిం సోదరులు ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మంగళవారం రాత్రి అంతా హజరత్ మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదిన పురస్కరించుకొని జాగారం చేశారు. ఉదయం కమాన్ పూర్ మండల కేంద్రంలో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిన్న పెద్ద తారతమ్యం లేకుండా మండల కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్ లో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ వేడుకల్లో కమాన్‌పూర్ ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, అల్ఫాన్ ఖాన్,సయ్యద్ ఇక్బాల్,యూసుఫ్‌లలో,మతిన్ ఖాన్, అహ్మద్, ఇలియాజ్, నజీబ్, సద్దాం, అన్వర్,బాబా మేస్త్రి,నిజాం,సయ్యద్ గౌస్, మహబూబ్, షేక్ అలీ, జలీల్, సర్వర్, ఖురైషి, మున్ను, సోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులకు లాస్ట్ బిల్లులు మంజూరు



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగస్టు 26 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో ఇందిరమ్మ మొదటి విడత మంజూరై పూర్తి చేసుకున్న లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల లాస్ట్ బిల్లు లక్ష రూపాయలు మంజూరైనట్లు బుధవారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య వెల్లడించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ చివరి లక్ష రూపాయల బిల్లు ఆలస్యం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి 185 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందన్నారు ఎల్లారెడ్డిపేట మండలానికి మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు 643 మంజూరు అయ్యాయని అన్నారు వీటిలో 101 రద్దు కాబడి మళ్లీ లబ్ధిదారులను ఎంపిక చేసి అనుమతి పత్రాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు 290 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకొని గృహప్రవేశాలు జరిగాయన్నారు 63 ఇండ్లు స్లాబులు వేసి చివరి దశకు చేరుకున్నాయని అన్నారు 77 ఏళ్లు బేస్మెంట్ స్థాయిలో ఉన్నాయని అన్నారు ఎల్లారెడ్డిపేట మండలంలో మార్చి 31 నాటికి గృహప్రవేశాలు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 30 మంది లబ్ధిదారులకు గురువారం వారి ఖాతాలలో లక్ష రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరుగుతుందని అన్నారు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా నల్లాల పెళ్లిరోజు వేడుకలు





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మందమర్రి) ఆగస్టు 26 :** చెన్నూరు మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, మంచిర్యాల మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మిలా పెళ్లిరోజు ఘనంగా నిర్వహించారు. పెళ్లిరోజు సందర్భంగా అలనాటి 1979-80లో తోటి విద్యార్థుల మధ్య పెళ్లిరోజు సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. మిత్రులు శ్రేయోభిలాషులు ఆయనకు ఘన సన్మానం చేసి పూలదండలు వేసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మిత్రులతో కలిసి సహకాంక్ష భోజనాలు చేశారు. మందమర్రి లోని ఫామ్ హౌస్ లో పెళ్లి వేడుకలు నిర్వహించారు. తమ అలనాటి విద్యార్థులు హైదరాబాద్ గోదావరిఖని రామగుండం కమాన్ పూర్ తదితర ప్రాంతాల నుండి వచ్చి పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో ఆనంద్, కౌశిక హరి, మాధవి, పద్మ, సురేఖ,సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్, జక్కం సత్యనారాయణ, గీత భారతి, శ్యాములు,నర్సింగ్, రాజేశం, ఎస్ ఎస్ స్వామి, రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శీను బాబు సమక్షంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 26 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు పిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు సమక్షంలో బుధవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ ఆదివారా స్వామి ప్రాంగణంలో సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శీను బాబు సమక్షంలో కేక్ కట్ చేసి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ సయ్యద్ అన్వర్, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్,అంబిలి శ్రీనివాస్,రెబల్ రాజ్ కుమార్,కిషన్ రెడ్డి,ఉప సర్పంచ్ సోహెల్, జెమినీ గౌడ్,మల్యాల మహేష్ గౌడ్,లల్లు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల మహా ధర్నా

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 26:** పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం నేడు జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, కన్వీనర్ కందుకూరి రవిబాబు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు పిలుపు మేరకు ఆగస్టు 27న ఉదయం 10గంటల నుండి సాయంత్రం వరకు అన్నిజిల్లా కేంద్రాల్లో ధర్నాలు జరుగుతా యన్నారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని పిఆర్సి వెంటనే అమలు చేయాలన్నారు. పెండింగ్ లోని 6 డిఎలు విడుదల చేయాలన్నారు పెండింగ్ బిల్లులు నెలకు రూ.2 వేల కోట్ల చొప్పున చెల్లించాలని, హెల్త్ కార్డుల పథకం సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి

**-రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 26 :** యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు అసెంబ్లీ,జిల్లా,మండల స్థాయి కమిటీలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి మిట్టపల్లి వెంకటేష్ సూచించారు. బుధవారం ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు క్యాంపు కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాలు,పార్టీ బలోపేతంపై సమావేశంలో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని,ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు ముందుండా లని వెంకటేష్ పిలుపునిచ్చారు. ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్ ముదిరాజ్, మంథని అసెంబ్లీ అధ్యక్షుడు చీమల సందీప్, రాష్ట్ర కార్యదర్శి మధుకర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రౌతు మనోజ్‌కుమార్, గుమ్మడి ప్రసాద్, పిరంగి రాజు, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఎంచర్ల తిరుమలేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆయుభ్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రవణ్, మండల అధ్యక్షులు జడల రాజు, సిరిసెటి రాహుల్, ఒర్రె అజయ్ యాదవ్, దేవేందర్‌రెడ్డి, నాయకులు అరగొండ రాజ్‌కుమార్, వెలిశాల రాకేష్, రాకేష్ యాదవ్, గుర్రాల వాసు, అజయ్, పల్లెపు పూర్ణ, చొప్పరి కుమార్, గూడెపు సూర్యకిరణ్, అర్నకొండ సాగర్, పిల్లల వెంకటేష్, ఆకుల మనోజ్, గుర్రం అజయ్‌గౌడ్, ఉస్తెం వినయ్‌కుమార్, కొరుకంటి హరికిషన్, మ్యాదగోని నవీన్, మోటం రాజశేఖర్, మెరుగు అరుణ్‌కృష్ణ, మహమ్మద్ కాశిఫ్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి సేవలు చేయడం హర్షనీయం

**-రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి శీను బాబు**





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 26 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి వద్ద సేవలు చేయడం హర్షనీయమని రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు అన్నారు. గత నాలుగు రోజులుగా శ్రీ ఆదివారా స్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి సేవల చేసిన వారికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో మెమొంటోల్లను శీను బాబు చేతిల మీదుగా అందజేశారు. శాలువాతో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఆలయ ఈవో కాంత రెడ్డి, ఎస్సై కొట్టే ప్రసాద్,డైరెక్టర్లు తీగల రాజయ్య గౌడ్, పిల్లి రాజు, బూస శ్రీనివాస్ గౌడ్, చాట్ల రాయమల్లు, గాజుల శ్రీనివాస్, బొజ్జ సతీష్, తిమ్మరాజు గిరిజ లావణ్య సంతోష్, తాళ్ల భాగ్యలక్ష్మి నారాయణ, అనవేన శ్యామల సదయ్య, మల్యాల మల్లేష్, కుందారపు శంకర్, కొంతం శ్రీనివాస్, కల్వల సంతు, మల్యాల మల్లేష్, దండే ప్రదీప్, కీర్తి నర్సింగ్, బొజ్జ చంద్రయ్య, మల్యాల శీను, మెరుగు దుర్గయ్య, మనీషా, దుర్గమ్మ, నిర్మల తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో రంగు సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ రఫీక్ సోహెల్, గడ్డం రాజ మహేందర్,అంబిరి శ్రీనివాస్, రెబల్ రాజ్ కుమార్,కిషన్ రెడ్డి,పిలిశేఖర్, ఇనగంటి రామారావు, ఇనగంటి చిన్నారావు, సయ్యద్ ఇక్బాల్, పంజా సాయిరాం గౌడ్,మల్యాల మహేష్ గౌడ్, లల్లు, బోనాల పవన్ బిల్లా కృష్ణ జంగిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్మికుడు సింగరేణి కోసం కష్టపడాలి

**-రామగుండం జీఎం లలిత్ కుమార్**

**-రూ. 2 కోట్లతో ఫ్లో ఫ్లీడర్ ప్రారంభం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని) ఆగస్టు 26 :** ప్రతి సింగరేణి కార్మికుడు మన సంస్థ సింగరేణి తల్లి కోసం కష్టపడాలి అని ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ అన్నారు. సింగరేణి పరిశ్రమ నుండి బొగ్గు కొనుగోలు చేస్తున్న పరిశ్రమలకు రవాణాను మరింతగా పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రామగుండం సింగరేణి జీఎం డి లలిత్ కుమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం గోదావరిఖని సింగరేణి సి హెచ్ పి లో సుమారుగా 2 కోట్ల రూపాయలతో కొనుగోలు చేసిన ఫ్లో ఫ్లీడర్ ను జీఎం లలిత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించుకున్న ఫ్లో ఫ్లీడర్ యంత్రంతో బొగ్గు లోడింగ్ స్పీడ్ గా జరుగుతుందన్నారు. పాత యంత్రంతో లోడింగ్ చేసినప్పుడు ఎక్కువ సమయం పడుతుండేదని, ప్రస్తుతం కొత్త యంత్రంతో ఒక రేక్ (వ్యాగిన్) లోడింగ్ సుమారుగా రెండు గంటలలో పూర్తి చేయొచ్చు అన్నారు. అలాగే డామరేజ్ చార్జీలను కూడా తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. నూతన సాంకేతిక పరికరాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఉద్యోగులకు జీఎం లలిత్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎం (ఈ అండ్ ఎం) సిహెచ్ పి ఎస్ రామ్మూర్తి, ఏజీఎం కాశీ విశ్వేశ్వరరావు, సిహెచ్ పి హెచ్ ఓ డి పైడిశ్వర్, గుర్తింపు సంఘం ప్రతినిధి మడ్డి ఎల్లయ్య గౌడ్, అధికారులు గడ్డం శ్రీనివాస్, వేణు, రాజేందర్, శ్రీనివాస్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్లు నరేందర్, సతీష్ కుమార్, యూనియన్ నాయకులు రంగు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, బండి మల్లేశం, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

**-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్**
**-కుందనపల్లిలో వన మహోత్సవం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని) ఆగస్టు 26 :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని రామగుండం ఎమ్మెల్యే మక్కా సింగ్ రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందనపల్లిలోని ఫారెస్ట్ పార్కులో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనివాస్ హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మాట్లాడుతూ వన మహోత్సవాల సందర్భంగా నే కాకుండా నిత్యం మొక్కలు నాటే కార్యక్రమాన్ని విధిగా చేపట్టారు. నాటిన మొక్కలను సంరక్షించడం కూడా ఒక బాధ్యతగా తీసుకోవాలన్నారు. వర్షపు నీటిని వృధాగా పోకుండా ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందిస్తూ పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలన్నారు. మన ప్రకృతిని పరిరక్షించుకోవడం సామాజిక బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన మండల అధ్యక్షుడిగా అంబాల కళ్యాణ్



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 26 :** వీణవంక మండల ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ అంబాల మధునయ్య, మోరే అరుణ్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్పీఎస్ నూతన మండల అధ్యక్షుడిగా అంబాల కళ్యాణ్,(రెడ్డిపల్లి) ప్రధాన కార్యదర్శులుగా రుద్రారం క్రిష్ణ, మునిగాల శంకర్, ఉపాధ్యక్షులుగా వూట్ల అశోక్, దాసారపు సమ్మయ్య, కొయ్యడ రాకేష్, కార్యదర్శిలుగా నంది పాట రమేష్, ఈదునూరి పవన్, ఎన్నుకున్నారు. అలాగే ఎంఎస్ పి నూతన అధ్యక్షులుగా బెజ్జంకి అశోక్, ప్రధాన కార్యదర్శిగా కాశ పాక లూకా, సిద్ధాంకి రాజేందర్ ఉపాధ్యక్షులుగా గాజుల సదయ్య లను ఎన్నుకున్నారు.వీరికి నియామక పత్రాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మంద రాజు, జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం,అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి తిరుపతి, దాసారపు శ్రీనివాస్, కండె మహేందర్, కొలుగూరి రమేష్,గాజుల సదయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మందాటి దేవేందర్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగస్టు 25 :** ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 26: ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి మాజీ సర్పంచ్ మందాటి దేవేందర్ యాదవ్ తల్లి రాంబాయి అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఆమె కుటుంబాన్ని పరామర్శించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూడిది రాజేందర్, తిమ్మాపూర్ సొసైటీ సింగిల్ విండో ఉపాధ్యక్షులు బుగ్గ కృష్ణమూర్తి శర్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎస్కే సాహెబ్, మండల నాయకులు బండారి బాల్ రెడ్డి, గుర్రాల రాజిరెడ్డి, కొప్పు దేవేందర్ యాదవ్, యమగొండ బాల్ రెడ్డి, ఒగ్గు బాల్ రాజు యాదవ్, శ్యామంతుల అనిల్ తదితరులు మందాటి దేవేందర్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.రాంబాయి మృతి పట్ల వారు సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 26 :** వీణవంక మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ కుల మండల అధ్యక్షులు వేణు రవీందర్ మంగళవారం గుండెపోటుతో మరణించగా, బుధవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, వేణు రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## నిర్మల్‌లో అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్




**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగష్టు, 26 :** నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠాను నిర్మల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పది మంది సభ్యులు జిల్లాలో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కేసులు నమోదు చేసి ఈ ముఠా సభ్యులపై మెదక్,చేగుంట, నిర్మల్ పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదయ్యాయి .వీరి కార్యకలాపాలపై పోలీసులు నిఘా ఉంచారు. బుధవారం ఈ ముఠాకు చెందిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఒక మోటార్ సైకిల్, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ శ్రీనివాస్ వెల్లడించారు.

## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగష్టు, 26 :** గౌస్ ఏ ఆజాం మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలో బుధవారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గదర్శకాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన బోధించిన సూత్రాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత సమాజ సేవలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం మహమ్మద్ ప్రవక్తను స్మరించుకుంటూ, ఆయన నిజ జీవితంలో పాటించిన సూత్రాలు, ఆచరణలను వివరిస్తూ శ్లోకాలు, గీతాలు ఆలపిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా అన్వర్ పాషా ఖాద్రి, కౌన్సిలర్ షేక్ ఫెరోజ్, మాజీ కౌన్సిలర్ అన్వర్ భాయ్, గౌస్ ఏ ఆజాం మీలాద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అశ్రార్ ఖాద్రి, ఉపాధ్యక్షులు మొహమ్మద్ లతీఫ్, ప్రధాన కార్యదర్శి ఇసాక్ అలీ ఖాద్రి, సహాయ కార్యదర్శి షేక్ రహ్మత్, కోశాధికారి ఇర్ఫాన్ ఉద్దీన్, జావీద్, మిస్బా రజా, ఆజాం రజా, గౌస్, ముషర్రాఫ్, అవైస్, అయాన్, అక్బర్, సల్మాన్, మిన్హాజ్, సలీం, శారిక్, ఇంతియాజ్, ముజ్తబా, ముబాషీర్, అమిన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## బీరవెల్లిలో ఘనంగా మీలాద్ ఉన్ నబి వేడుకలు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగష్టు, 26 :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామంలో బుధవారం మొహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మీలాద్ ఉన్ నబి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హజరత్ సయ్యద్ మునీర్ ఉద్దీన్ కష్ఫీ మాట్లాడుతూ ప్రపంచ శాంతి దూత మొహమ్మద్ ప్రవక్త బాటలో ప్రతి ఒక్కరు నడవాలని పేర్కొన్నారు. ఆయన సూచించిన ఆదర్శ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మొహమ్మద్ ప్రవక్త పై శ్లోకాలు, గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సమీర్, సయ్యద్ తల్మీజ్, హజరత్ ముఖ్తార్ ఖాన్, శంశీర్, జబ్బార్, అహ్మద్ ఇంతియాజ్ అలీ, ఫరూక్, ఇసాక్ అలీ, షాహిద్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 26 :** ఆదివారహ స్వామి జన్మదినోత్స వాలు భాగంగా నాలుగు రోజుల పాటు స్వామి వారి వివిధ కార్యక్రమాలను దగ్గరుండి జరిపించి మరియు భక్తులకు ఎటువంటి లోటు లేకుండా కమాన్ పూర్ ఆదివారహ స్వామి గుడి కి ఒక వన్నె తెచ్చిన అర్చకులు శ్రీ వరప్రసాదాచార్యుల వారికి శ్రీ హనుమాన్ సేవా సమితి కమిటీ సభ్యులు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు చిర్రసత్యం , అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి జంగ పెల్లి అజయ్ మరియు కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ, మెట్టు సాంబమూర్తి, పంజా సాయిరాం మల్యాల మహేష్, యూసుఫ్ లల్లు, కోలేటి సురేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు పార్టీని ఆదరిస్తున్న..

# కొందరు అసమ్మతివాదుల కుట్ర రాజకీయంతో పార్టీ ఓడింది





**కరీంనగర్, ఆగస్టు 26 :** ప్రజల్లో ఎంఐఎం పార్టీ ఆదరణకు , చూపించే అభిమానానికి ఎప్పటికీ కొదవ లేదని, పార్టీ లైన్ దాటి కొందరు అసమ్మతి వాదులు, మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో ఇతర పార్టీల ఎమ్మెల్యేలతో జతకట్టి, టౌన్ బాడీ నాయకత్వాన్నీ బలహీన పర్చాలనే కుట్ర పన్ని, పార్టీ ఓడిపోతే నాయకత్వ మార్పు ఉటుందని, మేము సీనియర్లమని మాకే పార్టీ బాధ్యతలు ఇస్తారని పగటి కలలు కని, కుళ్లు రాజకీయాలతోనే పార్టీని మున్సిపల్ ఎన్నికల్లో ఘెరంగా ఓడించారని, వీరిపై ఖచ్చితంగా క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని, తెలంగాణ లోని పలు జిల్లాల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు, ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం పార్టీ జాతీయ కార్యాలయం, హైదరాబాద్ దారుస్సలాంలో నిర్వహించిన ఎంఐఎం పార్టీ జిల్లా, నగర, అధ్యక్షులతో, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు, కార్పొరేటర్లు, క్రియాశీలక కార్యకర్తల సమావేశం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఖురాన్ పఠనంతో మొదలైన ఈసమావేశం చాలా హాట్ హాట్ గా జరిగింది. ఈసందర్భంగా అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల ఫలితాలు పలు జిల్లాల్లో అసంతృప్తిని మిగిల్చాయన్నారు. ఫలితాలు వచ్చిన చోట అందర్నీ కలుపుకపోవాలన్నారు. కొన్ని జిల్లాలలో పార్టీ నగర అధ్యక్షులు ఫలితాల కోసం కష్టపడినా, కొందరు గ్రూపుగా ఏర్పడి, దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతూ, పార్టీ ఓటమికి కారణమయ్యారని, వాళ్లు కూడా ఓడిపోయి, ఎంఐఎం పార్టీ అభ్యర్థులను ఓడించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూపు రాజకీయలను తక్షణమే వీడి, ఆయా జిల్లాలలో పార్టీ నాయకత్వంతో కలిసి, బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. నేను పార్టీలో చాలా సీనియర్ ను, పెద్ద హోదాలో పని చేశాను, నావద్దకు వచ్చి నగర పార్టీ నాయకత్వం నా వద్దకు వస్తేనే సరే లేకుంటే నేను ఇలానే చేసుకుంటూ పోతాను అంటే అటువంటి అసమ్మతి నాయకులను, పార్టీకి నష్టం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, తక్షణమే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. అసమ్మతి వాదులు తీరు మార్చుకొని, నగర నాయకత్వం తో కలిసి పని చేయాలని ఆదేశించారు. ఎవరైనా పార్టీ కంటే గొప్ప కాదని అధిష్టానం నిర్ణయమే సుప్రీమ్ అని, పార్టీలో నాయకులు వస్తారు, పోతారు, కానీ పార్టీ కంటే గొప్పవారు ఎవరు కాదన్నారు. పార్టీ లైన్ దాటే నాయకులపై ఖచ్చితంగా క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. కొత్తవారిని చేర్పించి ఎంఐఎం పార్టీని కరీంనగర్లో మరింతగా బలోపేతం చేయాలని కరీంనగర్ ఎంఐఎం అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ కు, అసదుద్దీన్ ఒవైసీ సూచించారు. పార్టీకి ఆకర్షితులై కొత్తగా పార్టీలో చేరే వారి కోసం తలుపులు తెరిచే ఉంటాయన్నారు. పార్టీ బలోపేతం కోసం ఎవరినైనా తీసుకొని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈసందర్భంగా ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లతో, కాంటెస్టేడ్ కార్పొరేటర్లతో కలిసి గులాం అహ్మద్ హుస్సేన్, అధినేత అసదుద్దీన్ ఒవైసీ తో మర్యాదపూర్వకంగా కరచాలనం చేసి ఆత్మీయంగా పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం కార్పొరేటర్లు సయ్యద్ ఇబ్రహీం, మాజీద్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, మాజీ కోఆప్షన్ మెంబెర్ అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ, ఎంఏ సలీమ్, అబ్దుల్ గఫ్ఫార్, వాజిద్ అలీఖాన్, మేరాజ్, అబ్దుల్లా ఖాన్ తో పాటు సుమారు 200మంది పాల్గొన్నారు.

**-ఎవరైనా పార్టీ కంటే గొప్ప కాదు.. అధిష్టానం నిర్ణయమే సుప్రీం**
**-నాయకులు వస్తారు.. పోతారు**
**పార్టీ లైన్ దాటే నాయకులపై క్రమశిక్షణ చర్యలు తప్పవు**
**-కొత్త వారిని చేర్పించి ఎంఐఎంను కరీంనగర్లో బలోపేతం చేయాలి**
**-గులాం అహ్మద్ హుస్సేన్ కు..ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ దిశానిర్దేశం**
**-అసదుద్దీన్ ఒవైసీనీ ఆత్మీయంగా కరచాలనం చేసి, సన్మానించిన గులాం అహ్మద్ హుస్సేన్**

# సింగరేణీయుల సేవా స్ఫూర్తి..!

**- మరణానంతరం మరో ఇద్దరికి చూపు**
**- అంగీకారం తెలిపిన 40 మంది ఉద్యోగులు**
**- అవయవదానాలపై సదాశయ ఫౌండేషన్ అవగాహన సదస్సు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 26 :** సింగరేణీయులు బొగ్గును వెలికితీసి సమాజానికి వెలుగులు అందించడమే కాదు.. మరణానంతరం కూడా తమ అవయవాలను దానం చేసి మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి పిలుపునిచ్చారు. 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని బుధవారం గోదావరిఖనిలోని ఆర్జీ-1 ఎంవీటీసీ లో నేత్ర, అవయవ, శరీర చర్మదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సింగరేణి ఈపీ ఫిట్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నేత్ర, అవయవ దానాల ఆవశ్యకతను లింగమూర్తి వివరించారు. 2008లో ప్రారంభమైన సదాశయ ఫౌండేషన్ గత 18 ఏళ్లుగా చేస్తున్న సేవల్లో భాగంగా ఇప్పటివరకు 1,643 నేత్రదానాలు, 95 అవయవదానాలు, 160 శరీరదానాలు చేయించి ఎంతోమందికి అండగా నిలిచిందన్నారు.

**40 మంది ఫిట్టర్ల అంగీకారం..**

నేత్ర, అవయవ దానంపై సదస్సులో అవగాహన పొందిన 40 మంది సింగరేణి ఫిట్టర్లు మరణా నంతరం తమ నేత్ర, అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. వారికి ఐడీ కార్డులను ఎంవీటీసీ మేనేజర్ మాధవరెడ్డి అందజేసి అభినందించారు. సమాజానికి ఉపయోగపడేలా సింగరేణీయులు చూపుతున్న సేవాస్ఫూర్తి అభినందనీ యమన్నారు. మరణం తర్వాత కూడా తమ కళ్లతో మరో ఇద్దరికి చూపునివ్వడం, అవసరమైన వారికి అవయవాలను అందించడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవచ్చని మాధవరెడ్డి తెలిపారు. నేత్ర, అవయవదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని మరికొందరిని కూడా ప్రోత్సహించాలని కోరారు.

ప్రశాంత వాతావరణంలో

# మిలాద్-ఉన్-నబీ వేడుకలు



**-నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల**

**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగస్టు, 26 :** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా భైంసా, నిర్మల్, ముధోల్, ఖానాపూర్, తానూర్ పట్టణాలతో పాటు వివిధ ప్రాంతాల్లో మిలాద్-ఉన్-నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా ముగిశాయి. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసు యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. మిలాద్-ఉన్-నబీ వేడుకల సందర్భంగా ప్రజల రాకపోకలు, ప్రార్థనా మందిరాలు, ప్రధాన కూడళ్లు, సున్నితమైన ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టారు.వేడుకల సందర్భంగా ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు విధులు నిర్వహించారు.సీసీ కెమెరాలు, మొబైల్ పెట్రోలింగ్,రూట్ మొబైల్ బృందాల ద్వారా పరిస్థితిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించారు.మత సామరస్యం,పరస్పర గౌరవం, శాంతియుత వాతావరణాన్ని కాపాడుతూ మిలాద్-ఉన్-నబీ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలకు జిల్లా పోలీసు శాఖ కృతజ్ఞతలు తెలిపింది. పండుగ సందర్భంగా పోలీసులకు సహకరించిన మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, నిర్వాహకులు, ప్రజలను పోలీసు అధికారులు అభినందించారు. జిల్లా ప్రజలు అన్ని పండుగలను శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహిస్తూ జిల్లా ప్రశాంతతకు సహకరించాలని జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

# గౌస్ బాయిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగస్టు 26 :** కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ తండ్రి షేక్ నన్నేసాబ్ (75) గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు.. ఈ విషయం తెలుసుకొని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, తిమ్మాపూర్ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ కే సాహెబ్, జర్నలిస్టులు బండారి బాల్ రెడ్డి, అనిల్ కుమార్ కలిసి భౌతికకాయానికి నివాళులు అర్పించారు.అతని కుమారులు దస్తగిరి గౌస్ సమద్ యూసూఫ్ లను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.